# నేటి సామాన్యుడు
తెలుగు దినపత్రిక
THE POWER OF COMMON MAN

పబ్లిషర్స్ :- తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 2 | సంచిక : 264 | వెల : 2 | పేజీలు : 4 | 5-డిసెంబర్ - 2025


# నక్సలిజం పునరుజ్జీవన ఆందోళనలు...!

- బీజాపూర్‌లో జరిగిన రక్తపాతం ఎన్‌కౌంటర్
- భారత దేశంలో నక్సలిజం ప్రస్తుత పరిస్థితి
- మావోయిజం పునరుద్ధరణ సూచనలు
- గెరిల్లా టాక్టిక్స్‌తో మారుతున్న నక్సల్ వ్యూహాలు
- సామాజిక ఆర్థిక అసమానతలే మావోయిజం మూలాలు
- ప్రభుత్వ ఆపరేషన్లు మరియు సవాళ్లు
- అభివృద్ధి కార్యక్రమాలు సరిపోతున్నాయా?

## నేటి సామాన్యుడితో గంట సోమన్న ఎక్స్క్లూజివ్ ఇంటర్వ్

భారతదేశంలో నక్సలిజం అంతమవడం అంత సులభం కాదు.ఇది ఒక ఐతిహాసిక, సామాజిక,ఆర్థిక సమస్యగా చూడాలి.చత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో నిన్న (డిసెంబర్ 3) జరిగిన తీవ్రమైన పోలీస్-నక్సల్ ఎన్‌కౌంటర్ నక్సలిజం పునరుజ్జీవన ఆందోళనకు దారి తీస్తుంది. నక్సలిజం ముగింపు దగ్గరకు చేరుకున్నప్పటికీ,దాని మూలాలు ఇంకా బలంగా ఉన్నాయనే ఇండికేషన్ సమాజానికి పంపింది. ఈ ఘటనలో 12 మంది నక్సల్స్ (మావోయిస్టులు) మరియు ముగ్గురు డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డిఆర్‌జీ) జవాన్లు మరణించారు. ఇది 2025లో చత్తీస్‌గఢ్‌లో మొత్తం 275 మంది నక్సల్స్ చంపబడిన ఘటనల్లో భాగమే. కానీ,ఈ విజయాలు ఉన్నప్పటికీ, మావోయిజం కొత్త రూపాల్లో పునరుజ్జీవనం చెందే అవకాశం ఉందని భావించాల్సి వస్తుంది.

**బీజాపూర్‌లో తీవ్ర యుద్ధం:** బీజాపూర్-దంతేవాడ బార్డర్ వద్ద అడవుల్లో డిఆర్‌జీ,స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్‌టీఎఫ్),సీఆర్‌పీఎఫ్ కోబ్రా బలగాలు యంత్రాంగ సమాచారం ఆధారంగా ఆపరేషన్ చేపట్టాయి.నక్సల్స్ ముందస్తు గుర్తింపు చేసుకుని కాల్పులు జరిపారు.దీనిపై సెక్యూరిటీ ఫోర్సెస్ తిరిగి దాడి చేశాయి. ఫలితంగా 12 మంది నక్సల్స్ శవాలు కనుగొనబడ్డాయి.వీరిలో ప్రముఖ మావోయిస్ట్ కమాండర్ మోడియం వెళ్ళా (వెళ్ళ) కూడా ఉన్నాడని,ఎస్‌ఎల్‌ఆర్,ఇన్సాస్,303 రైఫిల్స్ ఆయుధాలు కూడా స్వాధీనం చేయబడ్డాయని తెలుస్తోంది.కానీ,ఈ విజయం ఖరీదు భారీగా ఉంది.హెడ్ కానిస్టేబుల్ మోను వడాడి, కానిస్టేబుల్ దుకారు గొండే,జవాన్ రమేష్ సోడి మరణించారు.మరో ఇద్దరు గాయపడ్డారు.బస్తార్ రేంజ్ ఐజీ సుందరరాజ్ పట్టిలింగం మాట్లాడుతూ "ఈ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది.మరిన్ని శవాలు బయటపడవచ్చు" అని చెప్పారు.ఈ ఘటన గత ఏడాది జనవరి 6న బీజాపూర్‌లోనే ఐఈడీ దాడిలో 8 డిఆర్‌జీ జవాన్లు,ఒక సివిలియన్ డ్రైవర్ మరణించిన ఘటనను గుర్తు చేస్తోంది.

**నక్సలిజం ప్రస్తుత పరిస్థితి:** భారతదేశంలో నక్సలిజం 1967లో పశ్చిమ బెంగాల్ లోని నక్సల్‌బరీలో మొదలై,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని శ్రీకాకుళం జిల్లాలో ఉవ్వెత్తున ఎగిసిపడింది. అనంతరం పీపుల్స్ వార్ గా రూపాంత్రం చెంది,మావోయిస్ట్ పార్టీగా తిరుగుబాటు బావుటా ఎగరేసింది.ఒకప్పుడు 180 జిల్లాల్లో వ్యాపించింది.కానీ,2025 నాటికి ఇది 12 జిల్లాలకు (చాలా వరకు బస్తార్ ప్రాంతంలో) మాత్రమే పరిమితమైంది.ఈ ఏడాది మార్చి నాటికి,లెఫ్ట్ వింగ్ ఎక్స్‌ట్రెమిజం(ఎల్‌డబ్ల్యూఈ) ఘటనలు 50% తగ్గాయి.మొత్తం 10,000 మంది క్యాడర్ 2015- 2025 మధ్య సరెండర్ అయ్యారు.యూనియన్ హోమ్ మినిస్టర్ అమిత్ షా మార్చి 2026కల్లా "నక్సల్‌ముక్త్ భారత్" సాధిస్తామని ప్రకటించారు. అయితే ఈ పురోగతి ఉన్నప్పటికీ,పూర్తి ముగింపు దూరంగా ఉంది.ఎసిఎల్ఈడి (ఆర్మ్డ్ కాన్ఫ్లిక్ట్ లొకేషన్ అండ్ ఈవెంట్ డేటా ప్రాజెక్ట్) డేటా ప్రకారం 2025లో ఇప్పటికే 255 మంది (సెక్యూరిటీ ఫోర్సెస్, సివిలియన్లు,నక్సల్స్ సహా) మరణించారు.2024 పూర్తి సంవత్సరం 301 మరణాల కంటే ఎక్కువ.నక్సల్స్ ఇప్పుడు డైరెక్ట్ కాన్‌ఫ్రంటేషన్‌లు మానేసి, ఐఈడీలు,రిమోట్ దాడులు (ఎక్స్‌ప్లోసివ్ వయలెన్స్)పై దృష్టి పెడుతున్నారు.ఇది 2024తో పోలిస్తే 27% పెరిగింది.ఈ మార్పు సెక్యూరిటీ ఫోర్సెస్ బలాన్ని గమనించి,గెరిల్లా టాక్టిక్స్‌కు మారడం జరిగింది. ప్రస్తుతం దేశంలో నక్సలిజం ముగింపుకు దగ్గర ఉన్నట్లుగా అనిపించినా పూర్తిగా కాదనే చెప్పాలి.

**మావోయిజం పునరుజ్జీవన ఆందోళనలు:** నక్సలిజం కేవలం ఆయుధాల సమస్య కాదు.ఇది సామాజిక అసమానతల మూలం.ఆదివాసీ ప్రాంతాల్లో భూస్వాములు, మైనింగ్ కార్పొరేట్ల చుట్టూ తిరిగే అన్యాయాలు,నిరుద్యోగం,అభివృద్ధి లేకపోవడం మావోయిజం ఆకర్షణకు కారణాలు.2025లో కూడా చత్తీస్‌గఢ్‌లోని అభుజ్‌మాఢ్,సుక్మా వంటి ప్రాంతాల్లో 20% మావోయిజం ఇంకా బలంగా ఉందని డిప్యూటీ సీఎం విజయ్ శర్మ అన్నారు. ఐఈడీ దాడులు పెరగడం కొత్త రిక్రూట్‌మెంట్‌లు నక్సల్స్ పునరుజ్జీవన సూచనలుగా కనిపిస్తున్నాయి.అల్ జజీరా రిపోర్ట్ ప్రకారం బీజేపీ ప్రభుత్వం ఆపరేషన్ కగర్ (జనవరి 2024 నుంచి) ద్వారా 400కి పైగా నక్సల్స్ చంపబడ్డారు.కానీ,ఇది మావోయిస్టులను మరింత రద్దీగా చేస్తోంది.మాజీ డీజీపీ విశ్వరంజన్ మాట్లాడుతూ "బస్తార్‌లో నక్సల్స్ బలహీనపడినా,మావోయిజం ఐడియాలజీని హింసతో మాత్రమే ఓడించలేం" అన్నారు. 60 సంవత్సరాల నక్సల్ తిరుగుబాటు మూలంగా 11,000 మంది జీవితాలు కోల్పోయినా ఇంకా కొనసాగుతోంది.ప్రభుత్వం టెలికాం కనెక్టివిటీ (డిసెంబర్ 1,2025 నాటికి 10,505 మొబైల్ టవర్లు),రోడ్లు,స్కూళ్లు నిర్మాణం ద్వారా అభివృద్ధి తీసుకువస్తోంది.కానీ,ఈ ప్రయత్నాలు సరిపోతాయా? న్యూయార్క్ టైమ్స్ ప్రకారం నక్సల్స్ ఇప్పుడు తక్కువ స్థలాల్లో మాత్రమే ఉన్నా,వారి టాక్టిక్స్ మారాయి.ఇది కొత్త రూపంలో నక్సల్ పునరుద్ధరణకు దారి తీస్తుంది.

**సమగ్ర విధానం అవసరం:** ఈ ఎన్‌కౌంటర్‌లు వీరుల బలిదానాలతో వచ్చాయి.వారికి శ్రద్ధాంజలి.కానీ,నక్సలిజం అంతమవడం అంత సులభం కాదు.హోమ్ మినిస్ట్రీ డేటా ప్రకారం 2025 లో 500-600 యాక్టివ్ నక్సల్స్ ఇంకా ఉన్నారు. హింసతో పాటు,అభివృద్ధి, సామాజిక న్యాయం,రైట్స్- బేస్డ్ ఎంపవర్‌మెంట్ అవసరం. మావోయిజం ఒక ఐడియాలజీ. దాన్ని ఓడించాలంటే మూలాలను తొలగించాలి.లేకపోతే ఏదో ఒక రూపంలో తిరిగి పురుడు పోసుకుంటుంది.


గంట సోమన్న,సీనియర్ జర్నలిస్ట్



## కాంట్రాక్ట్ ఉద్యోగికి ఆర్థిక సాయం

నేటిసామాన్యుడు, రామకృష్ణాపూర్ : సింగరేణి ఏరియా ఆసుపత్రిలో కాంట్రాక్ట్ పద్ధతిన పారిశుద్ధ్య సేవలు అందిస్తున్న రాకేష్ కు వైద్యులు,స్టాఫ్ నర్సులు,వార్డు అసిస్టెంట్లు,సిబ్బంది గురువారం ఆర్థిక సాయం అందించారు. ఇటీవల రహదారి ప్రమాదంలో గాయాలైన అతనికి తొలుత రూ 27 వేలను ఆసుపత్రి డీవైసిఎంఓ మధు కుమార్ చేతుల మీదుగా అందించారు. మిగిలిన రూ 25 వేలను వచ్చే నెలలో రెండో దఫాగా ఇవ్వనున్నట్లు చెప్పారు.

## అఖండ 2' విడుదల వాయిదా .. తీవ్ర నిరాశలో బాలయ్య అభిమానులు

నందమూరి బాలకృష్ణ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'అఖండ 2' సినిమా విడుదల వాయిదా పడింది. కొన్ని అనివార్య కారణాల వల్ల సినిమాను ముందుగా ప్రకటించిన తేదీకి విడుదల చేయలేకపోతున్నామని నిర్మాణ సంస్థ '14 రీల్స్ ప్లస్' అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు నిన్న రాత్రి సోషల్ మీడియా ద్వారా ఒక ప్రకటన విడుదల చేసింది."భారీ హృదయంతో ఈ విషయాన్ని తెలియజేస్తున్నాం. కొన్ని అనుకోని పరిస్థితుల వల్ల 'అఖండ 2' చిత్రాన్ని అనుకున్న సమయానికి విడుదల చేయడం లేదు

# దత్తాత్రేయ జయంతి మహోత్సవ వేడుకలు



నేటిసామాన్యుడు, రామకృష్ణాపూర్ : స్థానిక సూపర్ బజార్ శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో దత్తాత్రేయ స్వామి జయంతి మహోత్సవ వేడుకలను ఆలయ అర్చకుడు సుభాష్ శర్మ నేతృత్వంలో గురువారం నిర్వహించారు. ఉదయం కాగడ హారతి, పంచామృతాభిషేకం, సహస్రనామార్చన,లక్ష్మీ గణపతి దత్త రుద్ర హోమం,మహా పూర్ణాహుతి వంటి ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేపట్టారు. సాయంత్రం పల్లకి సేవా,భజన,షేజ్ హారతి భక్తి శ్రద్ధలతో చేశారు.అలాగే బొక్కల గుట్ట గ్రామంలోని బుష్యా ముఖా పర్వతం చుట్టూ గిరి ప్రదక్షణ చేశారు. ఆలయ కమిటీసభ్యులు, భక్తులు ,గ్రామస్థులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థలకు రెండవ రోజు వచ్చిన నామినేషన్లు

### సర్పంచ్ 14,వార్డు సభ్యులకు 60 నామినేషన్లు

నేటి సామాన్యుడు( మోత్కూర్ ) మోత్కూర్ మండలంలోని 10 సర్పంచ్ స్థానాలకు గురువారం రోజున14 నామినేషన్లు 88 వార్డులుండగా 60 నామినేషన్ లు అభ్యర్థులు దాఖలు చేశారు ముషిపట్ల సర్పంచ్ స్థానానికి 1 నామినేషన్ వార్డు సభ్యులకు 4 రాగిబావి సర్పంచ్ స్థానానికి 0 నామినేషన్, వార్డు స్థానాలకు 3 పనకబండ సర్పంచ్ స్థానానికి 1 నామినేషన్ వార్డు సభ్యులకు 19పాలడుగు సర్పంచ్ స్థానానికి 3 నామినేషన్లు వార్డు సభ్యుడు స్థానాలకు 6 నామినేషన్ లు, అనాజీపురం సర్పంచ్ స్థానానికి 3 నామినేషన్ లు వార్డు సభ్యుల కు 8దత్తప్పగూడెం సర్పంచ్ స్థానానికి 3 నామినేషన్ లు వార్డు సభ్యుల కు10 నామినేషన్ లు పాటిమట్ల సర్పంచ్ స్థానానికి 1నామినేషన్ దాచారం సర్పంచ్ స్థానానికి 2వార్డు సభ్యుల కు 5 సదర్శాపురం సర్పంచ్ స్థానానికి 0 నామినేషన్ లు వార్డు సభ్యుల కు 5 నామినేషన్ లు వచ్చాయని ఎన్నికల అధికారులు తెలిపారు.

# మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రికే రోశయ్య వర్ధంతి



నేటి సామాన్యుడు( మోత్కూర్) మాజీ ముఖ్యమంత్రి కే రోశయ్య వర్ధంతిని పురస్కరించుకొని మోత్కూరు పురపాలక సంఘ కార్యాలయ ఆవరణంలో గురువారం రోజున ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మున్సిపల్ కమిషనర్ కే సతీష్ కుమార్ ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ం

# నేడు మోత్కూర్ మున్సిపాలిటీలో కామినేని హాస్పటల్ నార్కట్ పల్లి వారిచే ఉచిత వైద్య శిబిరం

నేటి సామాన్యుడు( మోత్కూర్ ) కామినేని హాస్పిటల్ నార్కట్పల్లి వారు శుక్రవారంరోజున ఉదయం 9 గంటలకి మన మోత్కూరు మున్సిపల్ కార్యాలయం దగ్గరికిలి డాక్టర్లు వస్తున్నారు ఆర్థోపెటిక్ ఐ డాక్టర్స్ ఇఎన్టి డాక్టర్స్ జనరల్ మెడిసిన్ డాక్టర్స్ దేవీల్ డాక్టర్ వస్తున్నారు కావున షుగర్ బీపీ. మోకాళ్ళ నొపులువెన్నెముక ప్రాబ్లంహైడ్రోసిల్ హెర్నియాకంటి చూపు సమస్యలు దగ్గు దమ్ము, ఆయాసం డెంగు జ్వరంఅన్నిరకాల. ఇబ్బందులకు చూడబడును కావున మన గ్రామప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోగలరు ... సంప్రదించ వలసిన ఫోన్ నంబర్ 9492186812. /949103839 అవసరం అయన వారికి ఆపరేషన్ ఉచితంగా చేయబడును అని ఈ సందర్భంగా తెలియజేశారు

# నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించే విధంగా విత్తన చట్టం చెయ్యాలి

### సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు



నేటి సామాన్యుడు ( మోత్కూర్) నాణ్యతలేని నకిలీ విత్తనాలతో దిగుబడులు తగ్గి నష్టపోయిన రైతులకు కంపినీలుప్రభుత్వమే పరిహారం చెల్లించేలా విత్తన చట్టం రూపొందించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గురువారం రోజున. ఆయన మోత్కూర్ లో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ....కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ముసాయిదా విత్తన బిల్లు - 2025 పై రైతుల్లో విస్తృత ప్రచారం, అవగాహన కల్పించాలని అన్నారు. విత్తన నాణ్యతలో లోపం నకిలీ విత్తనాలతో పంట దిగుబడి లేకపోవడం వల్ల రైతులకు నష్టం జరిగినప్పుడు పరిహారం పొందే అవకాశం సరళితరంగా ఉండాలని అన్నారు. గతంలో కేంద ప్రభుత్వం ప్రకటించిన ముసాయిదాలో 1916 చట్టం లాగానే కోర్టుల ద్వారా పరిహారం పొందాలంట సంవత్సరాల తరబడి రైతులు ఎదిరి చూడవలసి ఉంటుందని కాబట్టి నూతన చట్టంలో విత్తన పరిహారానికి కమిటీ ఏర్పాటు చేసి తక్కువ సమయంలో రైతులకు పరిహారం అంధించే విధంగా నిబంధన ఉండాలని అన్నారు ప్రభుత్వ అనుమతి పొందిన విత్తనాలతో రైతులకు నష్టం జరిగితే ప్రభుత్వాలు కంపినీలే పరిహారం అందించాలి తప్ప, డిస్ట్రిబ్యూటర్స్ డీలర్ల ను బాధ్యులను చేయటం సమాంజసం కాదని అన్నారు. ప్రభుత్వ రిజిస్టర్ లో నమోదు చేయకుండా కంపెనీలు రైతులకు విత్తనాలు విక్రయిస్తే సరఫరా దారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ అనుమతి పొందని కంపెనీల విత్తనాలను డీలర్లు సరఫరా చేస్తే లైసెన్స్ రద్దుతో పాటు క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యవసాయం రాష్ట్ర పరిధిలో ఉన్న అంశం కాబట్టి విత్తన నియంత్రన సరఫరా బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఉండాలని 2025 విత్తన ముసాయిదా బిల్లుపైన రైతులకు అవగాహన కల్పించి నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులకు పరిహారం వెంటనే అందేవిధంగా చట్టం రూపొందించాలని కోరారు.

# కొప్పుల వేణారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిన కందగట్ల బీఆర్ఎస్ పార్టీ నాయకులు



నేటి సామాన్యుడు ఆత్మకూర్ (ఎస్): ఆత్మకూర్ (ఎస్) మండలంలోని కందగట్ల గ్రామానికి చెందిన 20 మంది బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. కందగట్ల గ్రామ కాంగ్రెస్ అభ్యర్థి శిగ శ్రీను ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ం

# కొప్పుల వేణారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి



నేటి సామాన్యుడు ఆత్మకూర్ (ఎస్):ఆత్మకూర్(ఎస్) మండలంలోని ఖాసిగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి భూక్య ధర్మ, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి గారిని కలిశారు. ఈ సందర్భంగా వేణారెడ్డి గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కార్యకర్తలకు, నాయకులకు సూచించారు.

# అవకాశం ఇవ్వండి ఆదర్శ గ్రామంగా మారుస్తాం :-జటంగి గణేష్ నాగలక్ష్మి

కాంగ్రెస్ తరపున సర్పంచ్ అభ్యర్థి జటంగి నాగలక్ష్మికి ప్రజల మద్దతు వెల్లువ
కత్తెర గుర్తుపై ఓటు వేసి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని విజ్ఞప్తి



**నేటి సామాన్యుడు నూతనకల్ మండలం :-** తాళ్ల సింగారం గ్రామ పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ, గ్రామం రాజకీయ రంగం మరింత వేడెక్కుతోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలో బలం పెరుగుతుండటంతో, సర్పంచ్ అభ్యర్థిగా పార్టీ ప్రకటించిన జటంగి నాగలక్ష్మి చుట్టూ ఇప్పుడు గ్రామ ప్రజలలో భారీ చర్చ నెలకొంది. సేవాభావం, అందుబాటు, సమస్యలపై ప్రత్యక్ష అవగాహన వంటి లక్షణాలు ఆమెను ప్రజలకు చేరువ చేశాయి.

**గ్రామ ప్రజల్లో విశేష ఆదరణ:** తాజాగా గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు మహిళల సంఘాలు యువజన సంఘాలు రైతు సమూహాలు వృద్ధులు చిన్న వ్యాపారులు అందరూ పెద్ద ఎత్తున జటంగి నాగలక్ష్మి ప్రచారానికి స్పందిస్తున్నారు. ఇంటింటి ప్రచారంలో ఆమెకు లభిస్తున్న స్వాగతం, గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు విని వెంటనే పరిష్కార మార్గాలను సూచించడం ప్రత్యేక ఆకర్షణగా మారింది.

**అభివృద్ధి నాగలక్ష్మి ప్రధాన అజెండా:** ప్రస్తుతం గ్రామంలో ఉన్న ముఖ్య సమస్యలను గుర్తించి, వాటికి శాశ్వత పరిష్కారాలు చూపే దిశగా నాగలక్ష్మి పలు ప్రణాళికలను ప్రకటించారు. ముఖ్యంగా రహదారుల మెరుగుదల గ్రామంలో పాడైపోయిన రోడ్లను పక్కా రోడ్లుగా మార్చడం, కొత్త రోడ్ల నిర్మాణం చేపట్టడం.తాగునీటి సమస్య పరిష్కారం ప్రతి ఇంటికి శుభ్రమైన తాగునీరు అందేలా మిషన్ నిర్మించటం, బోర్ల్ మరమ్మతులు చేయడం. డ్రైనేజీ వ్యవస్థ ఆధునికీకరణ కాలువల శుభ్రత, కొత్త డ్రైనేజీ లైన్‌లు వేసి గ్రామాన్ని ఆరోగ్యంగా ఉంచాలన్న సంకల్పం.

**విద్య ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి:** పాఠశాలలో మౌలిక వసతులు మెరుగుపరచడం, గ్రామ ఆరోగ్య కేంద్రాన్ని బలోపేతం చేయడం.మహిళా అభివృద్ధి స్వీయ సహాయక సంఘాలకు మద్దతు SHG గ్రూపులకు రుణాలు, శిక్షణలు, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం. యువతకు ఉపాధి అవకాశాలు నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, చిన్న వ్యాపారాలకు ప్రోత్సాహక పథకాలు. గ్రామంలో శానిటేషన్, వీధి దీపాలు, పారిశుధ్యం ఇది ప్రజలు ఎక్కువగా చెప్పిన సమస్య. దీన్ని ప్రాధాన్యంగా పరిష్కరిస్తానని నాగలక్ష్మి స్పష్టం చేశారు.

**కాంగ్రెస్ నాయకత్వం నుండి పూర్తి మద్దతు:** గ్రామ స్థాయి నాయకుల నుంచి మండల, జిల్లా నాయకుల వరకూ, జటంగి నాగలక్ష్మి అభ్యర్థిత్వాన్ని బలంగా సమర్థిస్తూ ఉన్నారు. “తాళ్ల సింగారం అభివృద్ధికి పనికొచ్చే నాయకురాలు నాగలక్ష్మి. ఆమెను ముందుకు తేవడం మా పార్టీకి గర్వకారణం” అని కాంగ్రెస్ నేతలు పేర్కొంటున్నారు. ప్రజల సమస్యలకు పరిష్కారం నాగలక్ష్మి మాట ప్రచారం సందర్భంగా గ్రామ ప్రజలతో మాట్లాడుతూ జటంగి నాగలక్ష్మి చెప్పారు: “నాకు రాజకీయాలు పదవి కోసమే కాదు%ొ% సేవ చేసేందుకు. మీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను. మీ ఒక్క ఓటు గ్రామ భవిష్యత్తును మార్చగలదు” అని ఆమె పేర్కొన్నారు.

**కత్తెర గుర్తుపై ఓటు అభ్యర్థన:** ఈ ఎన్నికల్లో గ్రామం అభివృద్ధి దిశగా పయనించాలంటే కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి జటంగి నాగలక్ష్మిగారికి అందరూ మద్దతు ఇవ్వాలని గ్రామ పెద్దలు మరియు స్థానిక నాయకులు విజ్ఞప్తి చేశారు. “కత్తెర గుర్తుపై మీ విలువైన ఓటు వేసి తాళ్ల సింగారాన్ని అభివృద్ధి మార్గంలో నడిపించండి” అని పిలుపునిచ్చారు.

# ఆశీర్వదించండి ఆదర్శ గ్రామంగా మారుస్తా:- వీరస్వామి సుమీల

ఆత్మకూరు ఎస్ మండలం పాతర్లపాడు గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి
బిజెపి బలపరిచిన గుంటూరు వీరస్వామి సుమీల
ఫుట్‌బాల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి






**నేటి సామాన్యుడు ఆత్మకూరు ఎస్ :-** ఆత్మకూరు ఎస్ మండలం పాతర్లపాడు గ్రామంలో ఎన్నికల వేడి మొదలైన వేళ, బిజెపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గుంటూరు వీరస్వామి సుమీల ప్రజల్లో విశేష ఆదరణ పొందుతున్నారు. గ్రామంలోని మౌలిక సదుపాయాలు, అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం స్పష్టమైన ప్రణాళికలతో ముందుకు వస్తున్న ఆయనను గ్రామంలోని వివిధ వర్గాలు స్వాగతిస్తున్నాయి.

**గ్రామ సమస్యలకు శాశ్వత పరిష్కారం హామీ** తాజాగా గ్రామ ప్రజలతో మాట్లాడుతూ గుంటూరు వీరస్వామి సుమీల చెప్పారు: పాడైపోయిన రోడ్లను పూర్తిగా పునర్నిర్మిస్తాను డ్రైనేజీ సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తా ప్రతి ఇంటికి శుభ్రమైన మంచినీరు అందేలా చర్యలు తీసుకుంటా రేషన్ కార్డులు లేని వారికి సహాయం చేసి కొత్త కార్డులు తెప్పిస్తా ఇండ్లు లేక ఇబ్బంది పడుతున్న పేద కుటుంబాలకు హౌసింగ్ పథకాలు అందిస్తా గ్రామంలో ఏ సమస్య వచ్చినా, ఏ ఆపద వచ్చినా “ప్రతినిత్యం అందుబాటులో ఉంటూ వెంటనే పరిష్కారం చూపటం నా బాధ్యత” అని ఆయన పేర్కొన్నారు.

**ప్రజల నమ్మకమే నా బలం వీరస్వామి సుమీల:** పాతర్లపాడు గ్రామంతో వ్యక్తిగత అనుబంధం ఉన్న వీరస్వామి సుమీల, గతంలో కూడా పలు సేవా కార్యక్రమాలలో ముందుండి పనిచేసినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని, గ్రామ ప్రజలకు రక్షణగా నిలబడతానని ఆయన హామీ ఇచ్చారు.

**గ్రామ అభివృద్ధే లక్ష్యం:** ఆయన ప్రకటించిన ప్రధాన అభివృద్ధి లక్ష్యాలు: పాతర్లపాడును పూర్తిగా శానిటేషన్‌తో ఉన్న మోడల్ గ్రామంగా మార్చడం వీధి దీపాలను మరింత మెరుగుపరచడం పాఠశాలలు, ఆంగన్‌వాడీల అభివృద్ధి యువతకు చిన్న వ్యాపార, ఉపాధి అవకాశాల కల్పన మహిళా సంఘాలకు ప్రత్యేక ప్రోత్సాహం

**ఫుట్‌బాల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి:** “గ్రామాన్ని మార్చడానికి మీ ఒక్క ఓటు చాలు. ఫుట్‌బాల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి, పాతర్లపాడును అభివృద్ధి మార్గంలో నడిపించండి” అని గుంటూరు వీరస్వామి సుమీల గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. గ్రామ ప్రజలు కూడా పెద్ద ఎత్తున ఆయన ప్రచారానికి స్పందిస్తూ, ఈసారి బలమైన నాయకుడిని గెలిపించాలని అభిప్రాయపడుతున్నారు.

# ఆశీర్వదించండి ఆదర్శ గ్రామంగా మారుస్తా:-గుగులోత్ రజిత

పదవి కోసం కాదు గ్రామం కోసం అని నినదిస్తూ నూతనకల్ మండలం సోమ్లా తండా గ్రామ పంచాయతీకి సేవాభావంతో ముందుకొస్తున్న ఇండిపెండెంట్ అభ్యర్థి గుగులోత్ రజిత  కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి






**నేటి సామాన్యుడు నూతనకల్ :**నూతనకల్ మండలం సోమ్లా తండా గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న గుగులోత్ రజిత తన సేవా కార్యక్రమాలతో, గ్రామాభివృద్ధిపట్ల కట్టుబాటుతో గ్రామ ప్రజల్లో విస్తృత ఆదరణ పొందుతున్నారు. పదవి లేకుండానే ఎన్నో అభివృద్ధి పనులకు ముందుండి పనిచేసిన రజిత, ఈ ఎన్నికల్లో కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

**గ్రామానికి చేసిన సేవలు ప్రజల్లో విశేష చర్చనీయాంశం:** గుగులోత్ రజిత గారి కుటుంబం గతంలో చేపట్టిన సేవా కార్యక్రమాలు గ్రామంలో విశేషంగా గుర్తింపు పొందాయి. వాటిలో ముఖ్యంగా: వీరి కుటుంబం బడి కోసం స్థలం విరాళంగా అందజేశారు గ్రామ విద్యాభివృద్ధికి అవసరమైన భవనం నిర్మాణానికి సొంత స్థలాన్ని విరాళంగా ఇచ్చిన ఉదారతను గ్రామ ప్రజలు ప్రత్యేకంగా కొనియాడుతున్నారు.

**గుడి నిర్మాణానికి స్థలం విరాళం:**గ్రామ ఆధ్యాత్మిక పరిరక్షణ, ధార్మిక కార్యక్రమాలు జరగడానికి అనుకూలంగా గుడి కోసం స్థలం అందజేసి గ్రామాభిమానాన్ని చాటుకున్నారు.

**పాఠశాల ప్రహరీ గోడకుమూడు లక్షల రూపాయల సొంత వ్యయం:** గ్రామ పాఠశాల పిల్లల భద్రత కోసం స్వంతంగా మూడు లక్షల రూపాయలు ఖర్చు చేసి పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించిన రజిత, సమాజంలో సేవాభావానికి ప్రతీకగా నిలిచారు. సేవ సంస్థ స్థాపించి నిరంతర సేవా కార్యక్రమాలు గ్రామంలో సామాజిక సేవ కోసం ప్రత్యేక సేవ సంస్థను ఏర్పాటు చేసి, ఆరోగ్య శిబిరాలు, శుభ్రత కార్యక్రమాలు, మహిళా స్ఫూర్తి కార్యక్రమాలు నిర్వహిస్తూ వచ్చారు. నిరుపేదలకు వివాహాలు, మరణాల్లో ఆర్థిక సహాయం సంక్షోభ సమయంలో గ్రామ ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులను గుర్తించి, పేద కుటుంబాల వివాహాలకు, మరణాలలో ఖర్చులకు వ్యక్తిగతంగా ఆర్థిక సహాయం అందిస్తున్నారు.

**ఇండిపెండెంట్‌గా పోటీ సేవకే ప్రాధాన్యం:** ఏ పార్టీ మద్దతు లేకుండా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న గుగులోత్ రజిత, “ పదవి  కోసం కాదు%ొ% గ్రామం కోసం” అనే నినాదంతో ముందుకు వచ్చారు. తన సేవలు, తన మనసులోని అభివృద్ధి సంకల్పం గ్రామ ప్రజలు అర్థం చేసుకుంటారని, పెద్ద ఎత్తున మద్దతు ఇస్తారని ఆమె విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.


**గ్రామ అభివృద్ధికి పట్టం కట్టే నాయకత్వం:** గ్రామంలోని రహదారులు, తాగునీరు, శుక్లీకరణ, స్ట్రీట్ లైట్స్, యువతకు ప్రోత్సాహం, మహిళా శక్తీకరణ, పాఠశాలల అభివృద్ధి వంటి రంగాల్లో సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు రజిత తెలిపారు.“సోమ్లా తండా అభివృద్ధి నా లక్ష్యం%ొ% పదవి దక్కితే కాదు, బాధ్యత దక్కితే గ్రామం మారుతుంది” అని ఆమె అన్నారు.

**కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి:** గ్రామ ప్రజలకు తన అభ్యర్థిత్వాన్ని వివరించిన రజిత, “కత్తెర గుర్తుపై మీ విలువైన ఓటు వేసి, నాకు గెలుపు వచ్చేలా చేసి, సోమ్లా తండా గ్రామ అభివృద్ధి పథంలో నడిపేందుకు అవకాశం ఇవ్వండి” అని వాటర్ మహాసేయులకు విజ్ఞప్తి చేశారు

# మావోయిస్టు ఉద్యమం విఫల ప్రయోగం.. అగ్రనేత మల్లోజుల సంచలన వ్యాఖ్యలు

**నేటి సామాన్యుడు బ్యూరో :**సీపీఐ (మావోయిస్టు) కేంద్ర కమిటీ సభ్యుడు, పొలిట్‌బ్యూరో సభ్యుడు, పార్టీ సిద్ధాంతకర్తగా పేరొందిన మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ సోను సంచలన వ్యాఖ్యలు చేశారు. మావోయిస్టు సాయుధ పోరాటం ఒక విఫల ప్రయోగమని, ఆయుధాలు వీడటమే ఏకైక మార్గమని స్పష్టం చేశారు. ఇటీవల మహారాష్ట్రలోని గడ్చిరోలిలో లొంగిపోయిన ఆయన, ఓ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఈ-మెయిల్ ఇంటర్వ్యూలో ఈ కీలక విషయాలు వెల్లడించారు. గత మే నెలలో ఎన్‌కౌంటర్‌లో మరణించిన పార్టీ జనరల్ సెక్రటరీ నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు కూడా సాయుధ పోరాటాన్ని తాత్కాలికంగా నిలిపివేయాలనే నిర్ణయానికి వచ్చారని వేణుగోపాల్ తెలిపారు. ఆ నిర్ణయాన్ని అమలు చేసే ప్రక్రియలోనే ఆయన ప్రాణాలు కోల్పోయారని, ఆయనతో సైద్ధాంతికంగా ఏకీభవించిన తాము, ఆ బాధ్యతను పూర్తి చేసేందుకే సామూహికంగా లొంగుబాటు నిర్ణయం తీసుకున్నామని వివరించారు. ఈ మేరకు ‘ఇండియన్ ఎక్స్‌ప్రెస్’ తన కథనంలో పేర్కొంది గత అర్ధ శతాబ్దంలో పార్టీ చేసిన తప్పుల వల్లే ఉద్యమం ముందుకు సాగలేకపోయిందని వేణుగోపాల్ ఆత్మవిమర్శ చేసుకున్నారు. “1980ల నాటి పరిస్థితులు ఇప్పుడు లేవు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పార్టీ సిద్ధాంతాన్ని, ఆచరణను మార్చుకోవడంలో విఫలమయ్యాం. భారత ప్రభుత్వ శక్తిని తక్కువ అంచనా వేశాం. చట్టబద్ధమైన అవకాశాలను తిరస్కరించి ప్రజలకు దూరం అయ్యాం” అని ఆయన అభిప్రాయపడ్డారు.

# దేశీయ స్టాక్ మార్కెట్లు



**నేటి సామాన్యుడు బ్యూరో :**గురువారం స్వల్ప లాభాల్లో ముగిశాయి. పొద్దంతా ఒడిదుడుకులను ఎదుర్కొన్న మార్కెట్లు చివరలో కొనుగోళ్లతో లాభాల్లోకి దూసుకెళ్లాయి. గ్లోబల్ మార్కెట్‌లో మిశ్రమ సంకేతాలు, విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ, రికార్డు స్థాయిలో రూపాయి పతనం నేపథ్యంలో దేశీయ మార్కెట్లు ఉదయం నష్టాల్లో మొదలయ్యాయి. దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం స్వల్ప లాభాల్లో ముగిశాయి. పొద్దంతా ఒడిదుడుకులను ఎదుర్కొన్న మార్కెట్లు చివరలో కొనుగోళ్లతో లాభాల్లోకి దూసుకెళ్లాయి. గ్లోబల్ మార్కెట్‌లో మిశ్రమ సంకేతాలు, విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ, రికార్డు స్థాయిలో రూపాయి పతనం నేపథ్యంలో దేశీయ మార్కెట్లు ఉదయం నష్టాల్లో మొదలయ్యాయి. కొద్దిసేపటి తర్వాత మార్కెట్లు లాభాల్లోకి దూసుకెళ్లగా.. అమ్మకాలతో ఒత్తిడికి గురయ్యాయి. చివరి సెషన్‌లో కొనుగోళ్లతో స్వల్ప లాభాలతో గట్టెక్కాయి.ఇంట్రాడేలో 84,949.98 పాయింట్ల కనిష్టాన్ని తాకిన సెన్సెక్స్.. గరిష్టంగా 85,487.21 పాయింట్లకు పెరిగింది. చివరకు 158.51 పాయింట్లు పెరిగి.. 85,265.32 వద్ద ముగిసింది. నిఫ్టీ 47.75 పాయింట్లు పెరిగి 26,033.75 వద్ద స్థిరపడింది. దాదాపు 1,716 షేర్లు లాభపడగా.. మరో 2,237 షేర్లు నష్టపోయాయి. నిఫ్టీలో అత్యధికంగా టీసీఎస్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సురెన్స్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, భారతీ ఎయిర్‌టెల్, సన్ ఫార్మా, భారత్ ఎలక్ట్రికల్, ట్రెంట్, ఐటీసీ, బజాజ్ ఫైనాన్స్ లాభపడగా.. మారుతి సుజుకీ, ఎటర్నల్, కొటక్ మహీంద్రా, కొటక్ మహీంద్రా, టైటాన్ కంపెనీ, ఐసీఐసీ బ్యాంక్, ఎస్‌బీఐ, టాటా స్టీల్ నష్టాల్లో ముగిశాయి.

## సింగరేణితో కలిసి ‘రాజస్థాన్ రాజ్య విద్యుత్ ఉత్పాదన్ కంపెనీ’



**నేటి సామాన్యుడు బ్యూరో :**నెలకొల్పనున్న 2300 మెగావాట్ల సోలార్, థర్మల్ పవర్ ప్రాజెక్టులకు రాజస్థాన్ క్యాబినెట్ ఆమోదం తెలిపిందని ఆ రాష్ట్ర విద్యుత్తు మంత్రి హీరాలాల్‌నాగర్ పేర్కొన్నారు.డిప్యూటీ సీఎం భట్టితో రాజస్థాన్ విద్యుత్తు మంత్రి హీరాలాల్ నగర్ సింగరేణితో కలిసి ‘రాజస్థాన్ రాజ్య విద్యుత్ ఉత్పాదన్ కంపెనీ’ నెలకొల్పనున్న 2300 మెగావాట్ల సోలార్, థర్మల్ పవర్ ప్రాజెక్టులకు రాజస్థాన్ క్యాబినెట్ ఆమోదం తెలిపిందని ఆ రాష్ట్ర విద్యుత్తు మంత్రి హీరాలాల్‌నాగర్ పేర్కొన్నారు. హైదరాబాద్ ప్రజాభవన్‌లో తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో గురువారం ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారు ఉమ్మడి విద్యుత్తు ప్రాజెక్టులపై చర్చించారు. సింగరేణి, రాజస్థాన్ సర్కారు చేపడుతున్న ఈ విద్యుత్తు ప్రాజెక్టులు రెండు రాష్ట్రాల పురోగతికి దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాజస్థాన్‌కు చెందిన కాలూరామ్, ప్రమోద్‌శర్మ, సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఈడీ చిరంజీవి, జీఎం (కో ఆర్డినేషన్) టీ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.